క్లుప్తంగా

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష సామగ్రి అందిస్తున్న అనిల్‌వర్మ

ఎస్.రాయవరం : గ్రామీణ ప్రాంత పాఠశాల విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు సాధిస్తేనే గుర్తింపు ఉంటుందని స్పందన ఫౌండేషన్ ప్రతినిధి అనిల్‌వర్మ అన్నారు. పెదగుమ్ములూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు టెన్త్ పరీక్షలకు వెళ్లేవారికి ఉచితం పరీక్ష సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎ.సుధాకర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు , వైఎస్సార్‌సీపీ నాయకులు సీతారామరాజు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యం

కోటవురట్ల : ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యాన్ని తీసుకొచ్చి ఆదుకుంటున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు అన్నారు. పాములవాకలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రత్యేక వైద్య నిపుణులు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, సర్పంచ్ సత్యవతి, ఎంఈవో 1 రామారావు, ఎంఈవో 2 శ్రీజోష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సొంత నిధులతో కాలువపై బ్రిడ్జి ఏర్పాటు

- పాటిపల్లి సర్పంచ్ సేవా నిరతి



బిడ్జి ప్రారంభించిన సర్పంచ్ కృష్ణవేణి

మునగపాక : పాటిపల్లి సర్పంచ్ ఆడారి కృష్ణవేణి తన సేవానిరతి చాటుకున్నారు. ఏళ్ల తరబడి సాగునీటి కాలువపై సరైన బ్రిడ్జి లేకపోవడంతో రాకపోకలు సాగించే రైతులు అవస్థలు పడేవారు. దీంతో సర్పంచ్ ఆడారి కృష్ణవేణి స్పందించి తన సొంత నిధులతో రూ.60వేలకు పైగా ఖర్చు చేసి కాలువపై చిన్న బ్రిడ్జి ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం సంబంధిత బ్రిడ్జిని సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇల్లా శిరీష, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ఆడారి త్రిమూర్తులు, సచివాలయ కన్వీనర్ ధనశ్రీను, కార్యదర్శి మెహర్ ప్రసాద్, ఉప సర్పంచ్ గంగునాయుడు, వార్డు సభ్యుడు వెంకట్ పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా వారణాసి

అచ్యుతాపురం: దోసూరులో ఉన్న సనాతన స్వయంభూ సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా వారణాసి వెంకట జోగయ్య మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవదాయ, ధర్మదాయ శాఖ ఈఓ మురళీ ఆధ్వర్యంలో ఈ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. వైస్ చైర్మన్‌గా గండి వెంకట అప్పలనాయుడు, డైరెక్టర్లుగా ప్రసన్నకుమార్, ఈశ్వరమ్మ,వరహాలు, సన్యాసమ్మ, పెదపాటి రాజిలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, జెడ్పీటీసీలు రాంబాబు, నర్మాల కుమార్, శంకర్‌రావు, శ్రీనివాసరావు, వాసు పాల్గొన్నారు.

ఐద్వా ఆవిర్భావ దినోత్సవం

రాంబిల్లి: మహిళల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం అన్నారు. రాంబిల్లి శివారు యాతపేటలో మంగళవారం ఐద్వా ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పతాకావిష్కరణ చేసి మాట్లాడారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

యలమంచిలి : యలమంచిలి మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం సాయంత్రం 4గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరగనుందని యలమంచిలి మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు,అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

డ్రైనేజీ ఏర్పాటుకు భూమిపూజ

మునగపాక: గణపర్తి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ చదరం నాయుడు తెలిపారు.గ్రామంలో డ్రైనేజీల ఏర్పాటుకు అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి ఎంపీ ల్యాండ్స్ ద్వారా రూ.20లక్షలు మంజూరు చేయడంతో మంగళవారం సంబంధిత పనులకు ఆయన భూమిపూజ చేశారు. మాజీ సర్పంచ్ పిట్టా అప్పారావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో పార్టీ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న వీసం రామకృష్ణ



పాయకరావుపేటలో కేక్ కట్ చేస్తున్న దగ్గుపల్లి సాయిబాబా



మాసాహెబుపేటలో కేక్ కట్ చేస్తున్న చిక్కాల రామారావు



కోటవురట్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణరాజు

పద్నాలుగేళ్లుగా ప్రజా క్షేత్రంలో...

- ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని మొక్కవోని దీక్షతో ముందుకు
- అత్యంత ప్రజాదరణ పొందిన వైఎస్సార్‌సీపీ
- ఘనంగా ఆవిర్భావ దినోత్సవం
- వాడవాడలా పార్టీ పతాకావిష్కరణ

నక్కపల్లి : పద్నాలుగేళ్లుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై తపన పడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రజాదరణ పొందిందని, రాజ్యసభకు ఎన్నికైన సభ్యుడు, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నక్కపల్లి మండలంలో వాడ వాడలా వేడుకలు ఘనంగా జరిగాయి. దేవవరంలో ఎంపీ గొల్ల బాబూరావు, నక్కపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ తదితరులు మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ఒక్కడితో ప్రారంభమైన పార్టీ ఇప్పుడు కోట్లాది మంది అభిమానులతో అతిపెద్ద పార్టీగా, రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సాధారణ ఎన్నికల్లో 151 ఎమ్మెల్యే స్థానాలను కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మహానేత ఆశయాల మేరకు జన రంజకమైన సంక్షేమ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. ఇతర రాష్ట్రాలు సయితం ఆదర్శంగా తీసుకునే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా జనగన్న చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఒక్కడిని ఎదుర్కొనేందుకు రెండు ప్రాంతీయ పార్టీలు, రెండు జాతీయ పార్టీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిసి పోటీ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దేశంలో ఇంత కంటే దౌర్భాగ్యం జాతీయ పార్టీలకు మరొకటి ఉండదన్నారు. పార్టీ స్థాపించిన పుష్కరకాలంలోనే నూరేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని నాలుగు దశాబ్దాలు చరిత్ర కలిగిన టీడీపీని మట్టి కరిపించిన పార్టీగా వైఎస్సార్‌సీపీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. తాను మంచి చేస్తేనే, నేను అమలు చేసిన సంక్షేమ పథకాలు మీ అందరికీ అందుతున్నాయని మీకు అనిపిస్తేనే మళ్లీ ఎన్నికల్లో ఓటేయండని చెప్పే దమ్మున్న మగాడు జగన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, వైస్ ఎంపీపీ నానాజీ, ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మణిరాజు, పాపారావు, యలమంచిలి తాతబాబు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ గోవిందు, స్టూడెంట్ విభాగం జిల్లా అధ్యక్షుడు కేహరి సర్పంచ్‌లు రాఘవకుమారి, నర్సింహమూర్తి, తళ్ల భార్గవ్, వెంకటేష్, సాదిరెడ్డి శ్రీను, సురేష్‌వర్మ, శ్రీను, రమణ, ఎంపీటీసీలు చంద్రరావు, తిరపతిరావు, గోవిందు, బి.రాజు, పార్టీ నాయకులు వేగేశ్న చంటి, బలరామరాజు, బాబూరావు పాల్గొన్నారు.

క్రమశిక్షణ కలిగిన పార్టీగా...

ఎస్.రాయవరం : క్రమశిక్షణ కలిగిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. పార్టీ ఆవిర్భవించి 14 ఏళ్లు అయ్యిందని, ఆవిర్భవించిన తక్కువ రోజుల్లోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మొక్కవోని దీక్షతోనే ముందుకు సాగిందని, పార్టీ కార్యకర్తల్లో స్థయిర్యం ఏమాత్రం చెక్కు చెదరలేదని అన్నారు. పేదోడికి అండగా నిలుస్తూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ అయిన బొలిశెట్టి గోవిందరావు, మరో వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీపతిరాజు, వెదుళ్ల బంగారి, చింతలపాటి మణిరాజు, వియ్యపు వరహాలు, వెలగా శ్రీను, గుర్రం నానాజీ, చొప్పా రాజు, వియ్యపు కనకారావు, కర్రి శ్రీనుబాబు, కాసెపు అప్పన్న, బోయిన లక్ష్మి, కుంచాల అప్పారావు, శిగిరెడ్డి అప్పారావు, చోడిపల్లి కోదండం, సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ, ధూళి శ్రీనుబాబు, శానాపతి శ్రీరాములు, కొప్పిశెట్టి సత్యం , గాడి అప్పలనరసింహా, శ్రీనివాసరావు, చోడిపల్లి గోవిందు అనూరాధ, వైబోయిన సత్యనారాయణ పద్మ, ఎంపీటీసీలు సూరిబాబు, బైపా శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొజ్జన్న, మండల యూత్ అధ్యక్షుడు వెంకటరాజు పాల్గొన్నారు.

సమష్టి కృషితో మళ్లీ జెండా ఎగరేద్దాం

పాయకరావుపేట : వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో గల మాసాహెబుపేట గ్రామంలో ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్‌ను కట్ చేసి నాయకులకు పంచారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను శత శాతం నేరవేర్చి అత్యంత ప్రజాదరణ పొందిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రానున్న రోజుల్లో కూడా మనందరం పార్టీ అభివృద్ధికి కృషి చేసి, మరలా వైఎస్సార్‌సీపీ అధికారంలోనికి రావడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మసాహెబుపేట, గోపాలపట్నం, మంగవరం, కేశవరం సర్పంచ్‌లు గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, పన్నీరు బాబ్జి, వంగలపూడి రామారావు, మేడిశెట్టి రామగోవిందు, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, ఎంపీటీసీ కొంతం నరేష్, నాయకులు పల్లేల కృష్ణార్జునరావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పక్కుర్తి లోవకుమార్, మండల వ్యవసాయ మండలి చైర్మన్ దేవవరపు వెంకటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడపాటి గోవిందు పాల్గొన్నారు. పట్టణంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు స్వీట్లు పంచారు. ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వేమగిరి లక్ష్మణ్, పంచాయితీ వార్డు సభ్యులు కొప్పిశెట్టి మోహన్, పిరాధి రాజు, జగతా శ్రీను, పెంకే గోవిందు పాల్గొన్నారు.

పేదల కళ్లల్లో వెలుగులు నింపేందుకే..

కోటవురట్ల: పేద కుటుంబాలలో వెలుగులు నింపేందుకే వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందని ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు అన్నారు. మండలంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి యువకులు, రైతులు, శ్రామికుల జీవితాలలో సంతోషాన్ని నింపడమే కాకుండా అక్కా చెల్లెమ్మలకు ఆసరాగా ఉంటున్నారన్నారు. జెడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి మాట్లాడుతూ అక్కాచెల్లెమ్మల కళ్లలో సంతోషాన్ని నింపడం కోసం జగన్ నిరంతరం శ్రమిస్తూనే ఉంటారన్నారు. విమర్శలను పట్టించుకోకుండా మంచి చేయడం కోసం ఆలోచన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్‌కుమార్, కో ఆప్షన్ మెంబర్ షేక్ ఖుదాభాషా, ఉప సర్పంచ్ గవ్వా రాధాకృష్ణ, యువజన విభాగం కార్యదర్శి చామంతుల శ్రీనివాస్, ఐటీ విభాగం జిల్లా కార్యదర్శి శెట్టి బాబ్జీ, పార్టీ నాయకులు కమ్మెళ్ల వరహాలబాబు, బత్తుల రమణ, శ్రీరామ్మూర్తి, ఆర్.వెంకటరావు, చిరంజీవి పాల్గొన్నారు.



ఎస్.రాయవరంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేస్తున్న సమన్వయకర్త కంబాల జోగులు

గ్రామ స్వరాజ్యమే ముఖ్యమంత్రి ధ్యేయం



పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తదితరులు

పాయకరావుపేట : రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం స్థాపనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. ఇక్కడ మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యథాప్రకారం కొనసాగాలంటే మనందరం మళ్లీ జగన్‌మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిని చేయాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగుల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చే పదవులకు ఎంతో బాధ్యత ఉంటుందని, అదే విధంగా పాయకరావుపేట పట్టణంలో అందరూ కలిసి పనిచేసి అధిక మెజార్టీ తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, పంచాయతీ ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు,ధనిశెట్టి మహేష్ (బాబి),సీనియర్ నాయకుడు దేవవరపు సూర్యచక్రం , పాత్రేరు సర్పంచ్ గోసల కృష్ణ, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ దోమాడ సుందర్రావు, నాయకులు ధనిశెట్టి బుజ్జి, సత్తిబాబు, కోనే పుత్రరావు పాల్గొన్నారు.

ఎంపీ నిధులన్నీ పాయకరావుపేటకే



వలంటీర్‌ను సత్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు బాబూరావు

నక్కపల్లి : ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు వలంటీర్లేనని పాయకరావుపేట ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన గొల్ల బాబూరావు అన్నారు. మంగళవారం దేవవరంలో వలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న వలంటీర్ల వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, వలంటీర్లను సత్కరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా కేంద్రం తనకు ఇచ్చే నిధులు పూర్తిగా పాయకరావుపేట నియోజకవర్గానికే కేటాయిస్తానన్నారు. ఎంపీ అయినా నియోజకవర్గానికి దూరం కానన్నారు. అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, సర్పంచ్ రాఘవకుమారి నర్సింహమూర్తి, పార్టీనాయకులు పాల్గొన్నారు.

హాకీ మైదానం పనులకు శంకుస్థాపన

నక్కపల్లిలో హాకీ మైదానం అభివృద్ధి పనులకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబూరావు శంకుస్థాపన చేశారు. జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ మైదానాన్ని హాకీ క్రీడ కోసం అభివృద్ధి చేయనున్నారు. సుమారు రూ.20లక్షలతో హాకీ క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని బాబూరావు తెలిపారు.

మళ్లీ విజయఢంకా మోగిద్దాం

- ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే కన్నబాబు



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు, పార్టీ నాయకులు

యలమంచిలి రూరల్ : రానున్న ఎన్నికల్లో మళ్లీ విజయఢంకా మోగించేందుకు సైనికుల్లా పనిచేద్దామని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ 14వ ఆవిర్భావ దిన వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కన్నబాబు పార్టీ జెండాను ఎగురవేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపు గోవింద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు గుప్తా, నాగేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షుడు త్రినాథ్, రేగుపాలెం సర్పంచ్ మహాలక్ష్మి, కొక్కిరాపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం అధ్యక్షుడు మళ్ల కొండబాబు శివ, దాసరి కుమార్, అచ్యుతరావు పాల్గొన్నారు.



రాంబిల్లిలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ సంబరాలు

రాంబిల్లి: వైఎస్సార్‌సీపీతోనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్‌రాజు అన్నారు. రాంబిల్లిలో మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఎంపీపీ శిరీషశ్రీనుబాబు, సచివాలయ కన్వీనర్ రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళలంతా మళ్లీ సీఎం జగన్‌కు మద్దతునివ్వాలి

- ఎమ్మెల్యే కన్నబాబు
- 1848 మంది లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

యలమంచిలి రూరల్: నవరత్నాల్లో పేదలందరికీ ఇళ్ల పథకం కింద ఖరీదైన భూములను కొనుగోలు చేసి అక్కచెల్లెమ్మల పేరుతో ఇళ్ల పట్టాలను అందజేసి పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు), యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. మంగళవారం యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో పట్టణం, మండల పరిధిలో 1848 మంది మహిళా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం మొత్తం మీద ఇంత ఎక్కువ సంఖ్యలో ఇళ్ల పట్టాలు, ఇళ్లు పేదలకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం ఏదీ లేదన్నారు. పేదల సంక్షేమాన్ని కోరుకుంటున్న ముఖ్యమంత్రి జగనన్నను వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం మహిళలపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి కోరారు. పట్టణ పరిధిలో 1060 మందికి, మండల పరిధిలో 788 మందికి రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్యదొర, వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రి శివ, సేనాపతి రాము, రాజాన మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో అప్పలనాయుడు, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్రావు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దోసూరులో ఇళ్ల పట్టాల పంపిణీ



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న నాయకులు

అచ్యుతాపురం : అచ్యుతాపురం మండలంలోని దోసూరులో 52 మందికి రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను మంగళవారం అందజేశారు. ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, జెడ్పీటీసీ లాలం రాంబాబు, నర్మాల కుమార్‌ల చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో విశిష్ట సేవలు అందిస్తున్న వలంటీర్లకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో దేశంశెట్టి శంకర్‌రావు, వడిశెల శ్రీనివాసరావు, సియాద్రి బుజ్జి, గండి రాజు, గండి అప్పలనాయుడు, గండి అప్పారావు, గొర్లె ప్రసన్న కుమార్, రాఘవ, సన్యాసిరావు పాల్గొన్నారు.

ప్రతి బూత్‌లో ఓటుబ్యాంకుపై దృష్టి పెట్టాలి



బూత్ కన్వీనర్లకు కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎస్.రాయవరం: ప్రతి బూత్ కన్వీనర్ ఓటు బ్యాంకు నమోదుపై దృష్టి పెట్టాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల వారీగా బూత్ కన్వీనర్లకు నెల రోజులపాటు ఓటర్లను కలిసే కార్యక్రమంలో భాగంగా అవసరమైన కిట్లు పంపిణీ చేశారు. బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, నాయకులు, వలంటీర్లను కలుపుకొని పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, జరిగిన మంచిని ప్రజలకు గుర్తు చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు అడగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, పార్టీ నాయకులు శ్రీపతిరాజు, సందీప్, గరగా శ్రీను, బొండా దివాణం, మందగుదుల వెంకటరమణ, సుబ్బారావు, రామరాజు, మణిరాజు, వెలగా శ్రీను, వియ్యపు వరహాలు, వైబోయిన సత్యనారాయణ, మదురాజు, కొమ్ము వరహాలు, పర్వతాలు, సర్పంచ్‌లు శ్రీనుబాబు, శ్రీరాము లు, కర్రి సత్యనారాయణ, గాడి అప్పల నరసింహా, కొప్పిశెట్టి సత్యం, ఎంపీటీసీలు సూరిబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పల్లెలకు వెలుగు తీసుకొచ్చిన ఘనత జగన్‌దే..



అప్రోచ్‌రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగులు, ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణరాజు

కోటవురట్ల : పల్లెలకు కొత్త వెలుగులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలోని అధునాతనంగా రూపుదిద్దుకున్న సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్లను మంగళవారం ఆయన ప్రారంభించారు. పాములవాక శివారున ఏలేరు కాలువపై రూ.1.99 కోట్లతో నిర్మించిన సూపర్ పాసేజ్ బ్రిడ్జి, రూ.60 లక్షలతో నిర్మించిన అప్రోచ్ రోడ్డును ఆయన ప్రారంభించారు. గ్రామంలో నిర్మించిన సామాజిక భవనం, బోడపాలెంలోని, గ్రామ సచివాలయ భవనం, ఆర్బీకే, వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పల్లెకు రూ.కోట్లు వెచ్చించి ప్రభుత్వ భవనాలు, సామాజిక భవనాలు, సీసీ రోడ్లు నిర్మించిందన్నారు. ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ప్రజల చెంతకే సమస్త సేవలను అందించిన గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌ను సీఎంగా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, జోన్ 1 ఎస్సీ సెల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఆర్ఎస్ నారాయణమూర్తిరాజు, ఎంపీపీ శింగంపల్లి అప్పలనాయుడు, సర్పంచులు సత్యవతి, ఎరుకునాయుడు పాల్గొన్నారు.

కమ్యూనిటీ స్థలాల ఆక్రమణలపై ఫిర్యాదు

పాయకరావుపేట : పట్టణంలో గల కమ్యూనిటీ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పట్టణానికి చెందిన జగతా నాగరాజు గ్రామ పంచాయతీకి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలో వేసిన ప్రైవేట్ లే అవుట్‌లో కమ్యూనిటీ స్థలాలకు కేటాయించిన స్థలాలను కొందరు ఆక్రమించుకుని భవనాలు నిర్మిస్తున్నారని, పంచాయతీ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శి జె.చంద్రశేఖర్‌ను సంప్రదించగా పట్టణంలో కమ్యూనిటీ స్థలాలకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని, ఎవరైనా సరే ఆక్రమించుకున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ఎస్.రాయవరం : దీర్ఘకాలిక రోగాలు సంభవిస్తే క్రమపద్ధతిలో మందులు వాడి ఆయుష్యు పెంచుకోవాలని ఉప్పరాపల్లి సర్పంచ్ శానాపతి శ్రీరాములు అన్నారు. గ్రామంలో మంగళవారం ఎయిడ్స్ నివారణపై జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లింక్‌వర్క్ స్కీమ్ నిర్వహించే ఈ సూచనలు పాటించి వ్యాధి సోకినవారు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యవంతులు ఇటువంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ సత్య పాల్గొన్నారు.

మరిడిమాంబ పండగకు ఏర్పాట్లు



పండగ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

మునగపాక: గ్రామీణ ప్రాంతాల్లో పండుగలు రాజకీయాలకు అతీతంగా ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు (కన్నబాబు) కోరారు. గవర్ల అనకాపల్లిలో ఈ నెల 14న జరగనున్న మరిడిమాంబ అమ్మవారి పండుగకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి భర్త కోటేశ్వరరావు, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, పార్టీ నేత షేక్ ఇస్మాయిల్, ఉత్సవ కమిటీ చైర్మన్ ఈశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.